కాంగ్రెస్ చెబుతున్నవన్నీ అబద్ధాలే..

రామగిరి : మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

కాల్వశ్రీరాంపూర్ : మాట్లాతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

- ఆ పార్టీ నేతల మాటలు మొన్న నమ్మి మోసపోయింది చాలు
- పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

రామగిరి, ఏప్రిల్ 30: అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ చెప్పేవన్నీ అబద్ధాలేనని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఐదేళ్ల పాటు అధికారంలో ఉంటామన్న ధీమాతో ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపించారు. ఈమేరకు సింగరేణి ఆర్జీ-3 ఓసీపీ-2 కార్మికులను మంగళవారం కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం రామయ్యపల్లిలో ఉపాధి హామీ ప్రదేశాల్లో కూలీలను కలిసి కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయమని అడిగితే ఆ పార్టీ నాయకులు దేవుళ్ల మీద ఒట్లు వేస్తుండడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదేళ్ల కిందటి చీకటి రోజులు మళ్లీ రాకుండా ఉండాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని ఎంపీగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

ముత్తారం, ఏప్రిల్ 30: మండలంలోని ఖమ్మంపల్లి, జిల్లాలపల్లి గ్రామంలో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, ఎంపీపీ జక్కుల ముత్తయ్య, ఎంపీటీసీ అల్లం తిరుపతి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నూనే కుమార్ తదతరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే మునుగుడే : దాసరి

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్30: మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునుగుడు ఖాయమని, మరోసారి ఆగమై మోసపోవద్దని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మండలంలోని కూనారం, మంగపేట, వెన్నంపల్లి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఏనాడు కరెంట్ కోతలు లేవని, కాంగ్రెస్ పాలనలో మళ్లీ కష్టాలు మొదలయ్యాయని ఆరోపించారు. బీఆర్ఎస్ లోక సభ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీ నూనేటి సంపత్, ఎంపీటీసీలు జెట్టి దేవయ్య, కొల్లూరి రమ రాజమల్లు, నాయకులు కొట్టె రవీందర్, కొట్టె సమ్మయ్య, బుర్ర సదానందం, బుర్ర తిరుపతి, మేడుదుల రాజ్‌కుమార్, నాగభూషణం, కుంభం రాజు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మరోసారి మోసపోవద్దు

జూలపల్లి, ఏప్రిల్ 29 : అబద్ధాపునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్ మాయ మాటలకు మరోసారి మోసపోవద్దని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ పేర్కొన్నారు. జూలపల్లిలోని ఎస్సారెస్పీ 9 ఆర్ ఉప కాల్వ వద్ద ఉపాధిహామీ పని ప్రదేశంలో బీఆర్ఎస్ నాయకులు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్ని మోసం చేసి అరాచక పాలన సాగిస్తుందన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. స్వరాష్ట్రం కోసం కొప్పుల ఈశ్వర్ చాలాసార్లు ఎమ్మెల్యే పదవిని తృణప్రాయంగా వదులుకున్నారనారు. ఉద్యమ నేతకు మద్దతు పలికి పార్లమెంట్‌కు పంపాలని విజ్ఞప్తి చేశారు. పెద్దాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈజీఎస్ పని ప్రదేశంలో నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. కుమ్మరికుంట ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నాడెం మల్లారెడ్డి, కేసీఆర్ సేవా దళం మండలాధ్యక్షుడు అమరగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు లాల్‌హమ్మద్, అంకూస్, పొలవేని సతీశ్, మేర శ్రీనివాస్, గంగిపెల్లి శ్రీనివాస్, బండి రాజయ్య, మెండె మల్లేశం, సంకెండ్ల లక్ష్మణ్, తొగరు శ్రీనివాస్, గుమ్మడి రాజిరెడ్డి, పూరెల్ల గంగయ్య, ఉయ్యాల వెంకటేశ్, జేకే శేఖర్, కల్లెపెల్లి అంజయ్య, మద్దెల నరేశ్, బుర్ర మహేశ్ పాల్గొన్నారు.

రాములపల్లిలో బీఆర్ఎస్ ప్రచారం

ఎలిగేడు, ఏప్రిల్ 30: మండలంలోని రాములపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేసి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కూలీలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తానిపర్తి మోహన్‌రావు, లక్ష్మణ్, రైతుబంధు నాయకులు రాజకొమురయ్య, గ్రామశాఖ అద్యక్షుడు కనుకయ్య, పొన్నం కోమల్‌రెడ్డి, విజయ్, పోచాలు, సదయ్య, నర్సింగంతో పాటుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కొప్పులకు మద్దతుగా ప్రచారం

ధర్మారం,ఏప్రిల్30: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మండల కేంద్రంతో పాటు న్యూ కొత్తపల్లి,పెర్కపల్లిలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు విస్తృత ప్రచారం చేశారు. 20 ఏళ్ల కాలంలో ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి,ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్లు చొప్పరి చంద్రయ్య, కోమటిరెడ్డి మల్లారెడ్డి,పార్టీ సీనియర్ నేత పూస్కూరు జితేందర్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్,ఎంపీటీసీలు తుమ్మల రాంబాబు, మిట్ట తిరుపతి, ఎండి రఫీ, మాజీ సర్పంచుల దారవేని మల్లమ్మ, మొట్టె లక్ష్మీ శంకరయ్య, కారుపాకల రాజయ్య, మాజీ ఉప సర్పంచ్ ఆవుల లత, నాయకులు అజ్మీరా మల్లేశం, గుజ్జేటి కనకలక్ష్మి, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, కాంపెల్లి అపర్ణ, మర్రి మమత, దేవి రాజేందర్, దేవి అజయ్ అమరపల్లి నారాయణ, గంధం తిరుపతి, శ్రీనివాస్ నాయక్, సాగర్, ఎండీ అఫ్రోజ్, బొంగాని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్ మండలంలో..

సుల్తానాబాద్, ఏప్రిల్ 30 :కదంబాపూర్, గట్టెపల్లి, నీరుకుళ్లలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు మాట్లా డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా చేసిన అభివృద్ధి, పథకాలను వివరించారు. ప్రచారం లో బీఆర్ఎస్ నాయకులు కొడం అజయ్, తాళ్లపెల్లి మనోజ్‌గౌడ్, శీలం శంకర్, రాజమల్లయ్య, రవీందర్‌రెడ్డి, పురం రమణ పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో..

గోదావరిఖని,ఏప్రిల్ 30: బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకోవాలని టీబీజీకేఎస్ ఆర్జీ-1 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్ కోరారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు పర్లపల్లి రవి, జావెద్ పాషా, వెంకటేష్, పొలాడి శ్రీనివాస రావు, చెల్పూరి సతీశ్, సాయి తదితరులున్నారు.

ధర్మారం : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జూలపల్లి : మాట్లాడుతున్న రఘువీర్ సింగ్

కేసీఆర్ రోడ్ షోను జయప్రదం చేయండి

గోదావరిఖని : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ఏప్రిల్ 30: గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఈనెల 3న నిర్వహించ తలపెట్టిన మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షోను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలు కార్మికునికి, కార్పొరేట్ అధినేతకు మధ్య పోటీ జరుగుతుందన్నారు. కొప్పుల ఈశ్వర్ గెలిపిస్తే సింగరేణి ప్రైవేటుపరం కాకుండా చూస్తారని, ఈ ప్రాంతాన్ని పారిశ్రామిక కారిడారిగా చేస్తారన్నారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ ఈనెల 3న గోదావరిఖనికి వస్తున్నారని స్థానిక ప్రధాన చౌరస్తాలో నిర్వహిస్తున్న రోడ్డు షోలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో విజయవంతం చేయాలని చందర్ కోరారు. సమావేశంలో నాయకులు పీటీ స్వామి, నూతి తిరుపతి, తోడేటి శంకర్, మొగిలి,మురళీధర్ రావు, చెల్కలపల్లి శ్రీనివాస్, దేవరాజ్, పిల్లి రమేశ్, సంధ్యారాణి, పద్మ తదితరులున్నారు.

విలేజ్ అంతర్గాంలో ప్రచారం

అంతర్గాం, ఏప్రిల్ 30: పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ మంగళవారం విలేజ్ అంతర్గాంలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఉపాధి హామీ కూలీలను కలిసి కారుగుర్తుకు ఓటే వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ జడ్పీటీసీ ఆముల నారాయణ, వైఎస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ మహేందర్‌రెడ్డి, నాయకులు తుంగ పిండి సతీశ్, కుర్ర నూకరాజు, వెంకటమ్మ, కోల సంతోష్, కొలిపాక మధూకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పది ఫలితాల్లో ప్రభంజనం

- జిల్లా వ్యాప్తంగా 96.32 శాతం ఉత్తీర్ణత..
- 7,716 మందికి 7,432 మంది విద్యార్థులు పాస్..
- రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 8వ స్థానం..

పాలకుర్తి : 10/10 జీపీఏ మార్కులు సాధించిన యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 30 : రాష్ట్ర విద్యా శాఖ మంగళవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జిల్లా వ్యాప్తంగా 96.32 శాతం ఉత్తీర్ణత సాధించి పెద్దపల్లిని రాష్ట్ర స్థాయిలో 8వ స్థానంలో నిలిపారు. జిల్లాలో మొత్తం 7,716 మంది పరీక్ష రాయగా, 7,432 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 3,842 మంది బాలికలకు గాను 3,744 మంది పాసయ్యారు. 97.45 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,874 మంది బాలురకు గాను 3,688 మంది పాసయ్యారు. 95.20 శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలిపిన విద్యార్థులను డీఈవో మాధవి, ఎంఈవోలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాలోని మూడు తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 129 మంది విద్యార్థులకు గానూ 128 మంది పాసయ్యారు. 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మహ్మద్ మిరాజ్ మహ్మద్ తెలిపారు. మంథని, పెద్దపల్లి బాలికల పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. రామగుండం బాలుర పాఠశాలలో 48 మంది విద్యార్థులకు గాను 47 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన వివరించారు.

గురుకుల విద్యార్థుల అఖండ విజయం..

జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అఖండ విజయాన్ని సాధించారు. జిల్లా వ్యాప్తంగా 99.12 ఉత్తీర్ణతతో అన్ని యాజమాన్య పాఠశాలలకు ధీటుగా నిలిచారు. జిల్లాలోని ఆరు గురుకుల విద్యాలయాల్లోని 453 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 449 మంది ఉత్తీర్ణత సాధించారు. మంథని (బాలుర) విద్యాలయంలో 73 మంది, గర్రెపల్లి (బాలికల)లో 76 మంది, మల్లాపూర్ (బాలికల)లో 75 మంది, నందిమేడారం (బాలికలు)లో 79 మందికి అందరూ పాసయ్యారు. రామగుండం (బాలికలు) 80 మందికి 77, పెద్దపల్లి (బాలుర)లో 70 మంది విద్యార్థులకు గాను 69 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో ఆరు గురుకుల పాఠశాలలు ఉండగా, అందులో నాలుగు పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది.

ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ..

పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 98 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 88 మంది పాసయ్యారు. 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం అరుణ తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 95 మంది విద్యార్థులకు గాను 83 మంది పాసయ్యారని హెచ్ఎం, ఎంఈవో సురేంద్రకుమార్ తెలిపారు.

ధర్మారం మండలంలో..

ధర్మారం,ఏప్రిల్30: మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూళ్లు 17 ఉండగా, 9 పాఠశాలలో వంద శాతం ఫలితాలు సాధించాయి. ధర్మారంలోని మోడల్ స్కూల్, ధర్మారం, దొంగతుర్తి, నర్సింహులపల్లి, మల్లా, పెర్కపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎంలు మన్నె దీన , పీ ఛాయాదేవి, ఎన్. రవీందర్ తెలిపారు. కొత్తూరు జడ్పీ ఉన్నత పాఠశాల 93 శాతం, రచ్చపల్లి జడ్పీ పాఠశాల 92శాతం, నంది మేడారం జడ్పీ పాఠశాల 92 శాతం, కటికెనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల 75 శాతం ఉత్తీర్ణత సాధించిట్లు హెచ్ఎం లు కే సత్యం, కే వసంత,జీ రామన్న, మల్లేశం తెలిపారు. ధర్మారం కేజీబీవీ పాఠశాల 98 శాతం ఫలితాలు సాధించినట్లు ఎస్వో విజయలక్ష్మి తెలిపారు.

ఓదెల మండలంలో..

ఓదెల, ఏప్రిల్ 30: కొలనూర్, ఓదెల, గుంపుల, ఓదెల కేజీబీవీ పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి. పొత్కపల్లి, కనగర్తి పాఠశాలల్లో 94 శాతం, మోడల్ స్కూల్ 97 శాతం ఉత్తీర్ణత సాధించింది.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, ఏప్రిల్ 30 :మండలంలో వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 262 మంది పరీక్షలకు హాజరుకాగా 248 మంది విద్యార్థులు (95 శాతం) ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో కవిత వెల్లడించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని పిట్టల శ్వేత, ఉప్పుల చారుభాషిణి 10 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈవో కవిత, హెచ్ఎంలు సరస్వతి, వరుణ్‌జ్యోతి, పద్మశ్రీ, లక్ష్మణ్, కొండ సత్యం అభినందించారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్ , ఏప్రిల్30 : మండలంలో మొత్తం 11 ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్‌స్కూల్ ఉండగా, కేజీబీవీ, మల్యాల, వెన్నంపల్లి, గంగారం, మొట్లపల్లి, పెగడపల్లి, తారుపల్లి, పాఠశాలల విద్యార్థులు100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 247మంది విద్యార్థులకు గాను 242 మంది ఉత్తీర్ణులయ్యారు. 98 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయ సంఘం నేతలు అభినందించారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలలు

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్30: పెద్దపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మారేడుగొండ, కొత్తపల్లి, రాగినేడు, తుర్కలమద్దికుంట, బ్రాహ్మణపల్లి, పెద్దపల్లి బాలికల ఉన్నత పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ఎలిగేడు మండలంలో..

ఎలిగేడు, ఏప్రిల్ 30: ఎలిగేడు హైస్కూల్ నుంచి 33 మంది విద్యార్థులకు గాను 31 మంది, ధూళికట్టలో 33, సుల్తాన్‌పూర్‌లో 22 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో వీ కవిత తెలిపారు.

విద్యార్థుల విజయకేతనం

జ్యోతినగర్/ ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 30: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రామగుండం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల విద్యార్థులు ఉత్తీర్ణతలో విజయకేతనం ఎగురవేశారు. పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో ముగ్గురు 10 జీపీఏ సాధించగా, మరో ముగ్గురు 9.8జీపీఏ సాధించారు. స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో 8మంది 10 జీపీఏ సాధించారు.

సత్తా చాటిన మంథని విద్యార్థులు..

మంథని/మంథని రూరల్, ఏప్రిల్ 30: పదో తరగతి ఫలితాల్లో మంథని పట్టణంతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో మొత్తం 53 మంది విద్యార్థులు 51 మంది ఉత్తీర్ణత సాధించారు. మంథని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 44 మంది విద్యార్థులకు గాను 42 పాసయ్యారు. మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 12 మందికి 10 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఎగ్లాస్‌పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మొత్తం 38 మంది విద్యార్థులకు గాను 37 మంది పాసయ్యారు. గుంజపడుగు జడ్పీహెచ్ఎస్‌లె 43 మందికి 42 మంది ఉత్తీర్ణత సాధించారు. కన్నాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మొత్తం ఏడుగురు విద్యార్థులకు అందరూ పాసయ్యారు. ఆరెంద జడ్పీహెచ్ఎస్‌లో మొత్తం 15 మందికి గాను 14 మంది ఉత్తీర్ణత సాధించారు. వెంకటాపూర్‌లోని బీసీ గురుకుల పాఠశాలలో 64 మందికి గాను అందరూ ఉత్తీర్ణత సాధించారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్, ఏప్రిల్ 30: మండలంలోని కమాన్‌పూర్, జూలపల్లి, రొంపికుంట ప్రభుత్వ పాఠశాలలో 124 మంది విద్యార్థులకు 115 మంది ఉత్తీర్ణులు కాగా 92.74 శాతం నమోదైంది. 70 మంది బాలురలో 63 మంది ఉత్తీర్ణత కాగా, 54 మంది బాలికల్లో 52 మంది ఉత్తీర్ణత సాధించారు.

ముత్తారంలో..

ముత్తారం, ఏప్రిల్ 30: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ జీపీఏ సాధిం చారు. మండలంలో మొత్తం 98.63 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో లక్ష్మి తెలి పారు. అత్యుత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు.

అల్ఫోర్స్‌లో 12మందికి 10జీపీఏ

సుల్తానాబాద్, ఏప్రిల్ 30 : సుల్తానాబాద్‌లోని అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఏకంగా 12 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అభినందించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 94 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

యూనివర్సల్ పాఠశాల విజయకేతనం

పాలకుర్తి, ఏప్రిల్ 30: పాలకుర్తి మండలం ఘన్‌శ్యాందాస్ నగర్ పంచాయతీ పరిధిలోని యూనివర్సల్ ఐఐటీ ఫౌండేషన్ స్కూల్ విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఫలితాల్లో 16 మంది విద్యార్థులకు 10/10 జీపీఏ సాధించగా, 12మంది విద్యార్థులకు 9.8జీపీఏ, 43 మంది విద్యార్థులకు 9.0 జీపీఏతో ఉత్తీర్ణులయ్యారు. 10/10 జీపీఏ మార్కులు సాధించిన విద్యార్థుల్లో మేరిప్రియ, బీ అక్షయ, హబిబా అంజుమ్, సహగుప్తా అఫ్రీన్, కే సిరిచందన, పీ శవాణి, కే అక్షయ, ఎండీ అల్మాజ్, బీ శశిమణికంఠ, ఎం రాంచరణ్, కే వినయ్, ఎస్ మణికంఠ, టీ అఖిలాశ్, కే అనిల్, బీ సిద్దార్థ, ఎన్ సంతోశ్‌లు ఉన్నారు. విద్యార్థులను పాఠశాల కరస్పాడెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రిన్సిపాల్ సయ్యద్ అష్టల్‌లు అభినందించారు.

పోస్టల్ బ్యాలెట్ పేపర్ ముద్రణ పూర్తి చేయాలి...

పెద్దపల్లి, ఏప్రిల్30: సకాలంలో పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రక్రియను పూర్తి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్ అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాల ముద్రణను మంగళవారం పరిశీలించారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, హోం ఓటింగ్ వినియోగించు కుంటున్న ఓటర్లు, ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగించుకోనున్న అత్యవసర సేవల సిబ్బంది కోసం అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పత్రాలను ముద్రించి వెంటనే అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సహాయ రిటర్నింగ్ అధికారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

ఖనిలో కాంగ్రెస్ ప్రచారంలో కాంట్రాక్ట్ ఉద్యోగి

- అతను ప్రభుత్వ దవాఖానలో పలు విభాగాలకు సూపర్‌వైజర్
- డ్యూటీకి వెళ్లకున్నా హాజరు నమోదు

గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో హాజరు పడి, కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న సూపర్‌వైజర్ శివ

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 30: ఉద్యోగం పెట్టించిన కృతజ్ఞతనో..? అభిమానమో..? తెలియదు గానీ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలో సూపర్‌వైజర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇల్లిల్లూ తిరిగి అందరినీ విస్మయానికి లోనుచేశారు. ఖని ప్రభుత్వ జనరల్ దవాఖానలోని వీరభద్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రై.లి ఏజెన్సీ కింద శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ విభాగాలకు సూపర్‌వైజర్‌గా కాంట్రాక్ట్ పద్ధతిలో కుడిదల శివ పనిచేస్తున్నారు. అయితే మంగళవారం నగరంలోని 41వ డివిజన్‌లో క్లస్టర్ సిరాజ్, డివిజన్ అధ్యక్షుడు మీర్జా ఫజల్ బేగ్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారంలో కార్యకర్తగా పాల్గొని ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. విచిత్రం ఏమిటంటే.. మంగళవారం ఉదయం, మధ్యాహ్నం షిఫ్టులలో శివ విధుల్లోనే ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు చెప్పడం గమనార్హం. అటు సూపర్‌వైజర్‌గా పని చేస్తూ ప్రతి రోజూ విధుల్లో ఉన్నట్లు మస్టర్లు వేసుకోవడం, ఇటు కాంగ్రెస్ అభ్యర్థి తరపున ఎన్నికల ప్రచారంలో రోజంతా తిరగడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ నాయకుల ప్రోద్బలంతో కాంట్రాక్ట్ పద